R. REPUBLIC HINDUSTAN

రిపబ్లిక్ హిందుస్థాన్
తెలుగు దినపత్రిక

సంపుటి : 1 ఆదిలాబాద్ సంచిక : 305 శుక్రవారం 23 మే 2025
పేజీలు : 4
వెల : 5/-

COMBO OFFER
Two Websites at Just ₹9900/-
• Responsive website
• CMS E-PAPER + MAIN WEBSITE
• AI AUTOMATIC CONTENT WRITER
( NEWS + OTHERS CONTENT)
• EARN MONEY WITH GOOGLE ADSENSE
at Just ₹9900/-
8985614333
Powered by: WEB39.IN



# రగులుతున్న రాజకీయం



- కేసీఆర్, హరీష్‌రావు, ఈటల రాజేందర్‌కు నోటీసులు జారీ చేయడం సంచలనంగా మారుతోంది
- ఈ నోటీసులతో తెలంగాణలో రాజకీయం మరింత వేడెక్కింది.
- బీజేపీ, కాంగ్రెస్ కలిసి కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తోంది
- దీనిపై కాంగ్రెస్ కూడా ఘాటుగా స్పందిస్తోంది
- అసలు వచ్చే ఎన్నికల్లో పొత్తు పెట్టుకునేదే బీఆర్ఎస్, బీజేపీ అంటూ ఘాటు వ్యాఖ్యలు

హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్, హరీష్‌రావు, ఈటల రాజేందర్‌కు నోటీసులు జారీ చేయడం సంచలనంగా మారుతోంది. ఈ నోటీసులతో తెలంగాణలో రాజకీయం మరింత వేడెక్కింది. నోటీసులపై బీఆర్ఎస్ మండిపడుతోంది. బీజేపీ, కాంగ్రెస్ కలిసి కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. దీనిపై కాంగ్రెస్ కూడా ఘాటుగా స్పందిస్తోంది. అసలు వచ్చే ఎన్నికల్లో పొత్తు పెట్టుకునేదే బీఆర్ఎస్, బీజేపీ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేస్తోంది. అంతే కాకుండా ప్రభుత్వాన్ని పడగొట్టే కుట్ర కూడా జరుగుతోందని ఆరోపిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో విచారణ చేస్తున్న పీసీ ఘోష్ కమిటీ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు ఈటల - మిగతా3లో



## మావోయిస్టు కొత్త దళపతి ఎవరు?

- ప్రస్తుత దళం చుక్కానీ వంటి నాయకుడిని కోల్పోవడంతో.. ఆ స్థానం తీసుకోవడం కొత్తవారికి సవాళ్లతో కూడుకొన్న పనే
- ఈ క్రమంలో రెండు పేర్లపై ఇంటెలిజెన్స్ వర్గాలు దృష్టిపెట్టాయి
- వీటిలో తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజీ, మల్లోజుల వేణుగోపాల రావు అలియాస్ సోను పేర్లు తెరపైకి వచ్చాయి.

# హైదరాబాద్‌కు 2వేల ఎలక్ట్రిక్ బస్సులు

- ప్రధాన మంత్రి ఈ-డ్రైవ్ పథకంకింద హైదరాబాద్‌కు 2వేల ఎలక్ట్రిక్ బస్సులు కేటాయిస్తాం:
- రాష్ట్రాలకు ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపుపై కుమారస్వామి ఓ ప్రకటన
- సుమారు 11వేల ఈ-బస్సులను 5 నగరాలకు కేటాయిస్తాం



ఢిల్లీ

ప్రధాన మంత్రి ఈ-డ్రైవ్ పథకంకింద హైదరాబాద్‌కు 2వేల ఎలక్ట్రిక్ బస్సులు కేటాయిస్తామని కేంద్ర మంత్రి కుమారస్వామి తెలిపారు. రాష్ట్రాలకు ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపుపై కుమారస్వామి గురువారం ఓ ప్రకటన చేశారు. పీఎం ఈ-డ్రైవ్ కింద 11వేల ఈ- బస్సులు మంజూరు చేయాలని నిర్ణయించినట్టు చెప్పారు. సుమారు 11వేల ఈ-బస్సులను 5 నగరాలకు కేటాయిస్తామన్నారు. వీటిలో బెంగళూరుకు 4,500, ఢిల్లీకి 2,800, అహ్మదాబాద్‌కు 1000, సూరత్‌కు 600 బస్సులు కేటాయిస్తామని పేర్కొన్నారు. మొత్తం 14,028 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడించారు. పీఎం ఈ-డ్రైవ్ కింద ఎలక్ట్రిక్ బస్సుల కోసం కేంద్రం రూ.10,900 కోట్లు కేటాయించినట్టు తెలిపారు.



## ఉగ్రవాదం అంతానికే ఆపరేషన్ సిందూర్

- పాకిస్తాన్‌కు ప్రధాని మోదీ వార్నింగ్
- ఉగ్రదాడులకు పాల్పడుతున్న పాకిస్తాన్ భారీ మూల్యాన్ని చెల్లించాల్సి ఉంటుంది
- ఆ దేశ సైన్యం, ఆర్థిక వ్యవస్థ భరించాల్సి వస్తుంది
- పాక్ ఉగ్రవాదం ఎగుమతిని కొనసాగిస్తే, ఆ దేశం ఒక్క రూపాయి కోసం కూడా తడబడే పరిస్థితి వస్తుంది



## అణచివేతకు గురైన చోటే పోరాడాలి

- విద్యార్థులు అన్నింటా ప్రాతినిధ్యం, సమానత్వం, విద్యాపరమైన న్యాయం వంటి పలు అంశాలపై దృష్టి సారించాలని
- జాతీయ విద్యా విధానం కింద నైపుణ్యాభివృద్ధి కోర్సుల్లో కూడా అసమానతలు ఉన్నాయి
- విద్యాపరంగా తమకు సరైన వసతులు కల్పించడం లేదు
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

# 'సీఎం రేవంత్ పనైపోయింది.. అదొక లొట్టపీసు కేసు'

- బ్యారేజ్‌లో రెండు పగుళ్లు వస్తే ఏదో అయినట్లు చేస్తున్నారు
- టైమ్ పాస్ కోసమే కమిషన్ నోటీసులు పంపింది
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు నోటీసులు అందాయో? లేదో? తెలియదు
- కాళేశ్వరం విషయంలో నిజం నిలకడగా తేలుతుంది.



హైదరాబాద్

తెలంగాణ భవన్: లొట్టపీసు కేసులతో సీఎం రేవంత్ చేసేది ఏమీ లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గురువారం తెలంగాణ భవన్‌లో నిర్మల్ జిల్లా బీఆర్ఎస్ నేతలతో కేటీఆర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణాలు, ఇతర అంశాలపై మాట్లాడారు. 'తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. బ్యారేజ్‌లో రెండు పగుళు వస్తే ఏదో అయినట్లు చేస్తున్నారు. టైమ్ పాస్ కోసమే కమిషన్ నోటీసులు పంపింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు నోటీసులు అందాయో? లేదో? తెలియదు. కాళేశ్వరం విషయంలో నిజం నిలకడగా తేలుతుంది. మిస్ వరల్డ్ ఫ్లెక్సీలో రేవంత్ రెడ్డి ,బట్టి విక్రమార్క - మిగతా3లో

# దౌత్య యుద్ధం మొదలైంది

**న్యూఢిల్లీ :** పాకిస్థాన్ ప్రోత్సహిస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని అంతర్జాతీయ వేదికలపై బహిర్గతం చేసేందుకు భారత్ 'ఆపరేషన్ సిందూర్ ఔట్‌రీచ్' పేరుతో దౌత్య యుద్ధాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఎంపీలు, మాజీ దౌత్యవేత్తలతో కూడిన అఖిలపక్ష బృందాలు మే 21న 33 దేశాలకు పర్యటనలు చేపట్టాయి. ఈ బృందాలు ఐక్యరాష్ట్ర సమితి (ఐరాస) భద్రతా మండలి సభ్య దేశాలతోపాటు భవిష్యత్తులో ఈ మండలిలో చేరే అవకాశం ఉన్న దేశాలను లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ పర్యటనల ద్వారా పాకిస్థాన్ ఉగ్రవాద సహకారాన్ని బహిర్గతం చేయడంతో పాటు, భారత్ దృఢమైన వైఖరిని అంతర్జాతీయ సమాజానికి వివరించడం లక్ష్యంగా ఉంది. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మరణించారు. ఈ దాడికి బాధ్యత వహిస్తూ, పాకిస్థాన్ ఆధారిత ఉగ్రవాద సంస్థలు ఉన్నాయని భారత్ ఆరోపించింది. దీనికి ప్రతీకారంగా, భారత సైన్యం మే 7 నుంచి?10 వరకు 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టి, పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లోని 9 ఉగ్రవాద శిబిరాలను నాశనం చేసింది. ఈ ఆపరేషన్‌లో 13 వైమానిక స్థావరాలు, జాతీయ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ, వందలాది డ్రోన్లు, 70 మందికి పైగా పాక్ సైనిక సిబ్బంది హతమయ్యారు. పాకిస్థాన్ ఎదురుదాడి ప్రయత్నాలను భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది, పాకిస్థాన్ ఉగ్రవాద సహకారాన్ని అంతర్జాతీయంగా బహిర్గతం చేసేందుకు భారత్ ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఈ బృందాలు 33 దేశాల్లో పర్యటించి, ఆయా దేశాల ప్రభుత్వాధినేతలు, పార్లమెంటేరియన్లు, మేధావులు, మరియు మీడియా ప్రతినిధులతో సమావేశమై భారత్ దృక్పథాన్ని వివరిస్తాయి. మే 21, 2025న ఈ పర్యటనలు ప్రారంభమయ్యాయి, ఇందులో రెండు బృందాలు జపాన్,



యూఏఈకి బయల్దేరాయి.

సంజయ్ ఝా బృందం: జేడీయూ ఎంపీ సంజయ్ ఝా నేతృత్వంలోని ఈ బృందం జపాన్, ఇండోనేసియా, మలేసియా, దక్షిణ కొరియా, సింగపూర్‌లలో పర్యటిస్తుంది. ఈ బృందంలో బీజేపీ ఎంపీలు అపరాజితా సారంగి, బ్రిజ్లాల్, హేమాంగ్ జోషి, ప్రధాన్ బారువా, తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ, సీపీఎం నేత జాన్ బ్రిట్టాస్, కాంగ్రెస్ నేత సల్మాన్ ఖుర్షీద్, మరియు మాజీ దౌత్యవేత్త మోహన్ కుమార్ ఉన్నారు. శ్రీకాంత్ శిందే బృందం: శివసేన ఎంపీ శ్రీకాంత్ శిందే నేతృత్వంలోని ఈ బృందం డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, సియెర్రా లియోన్, లెబీరియాలో పర్యటిస్తుంది. ఈ బృందం మే 21 రాత్రి 9 గంటలకు యూఏఈకి బయల్దేరనుంది.

### 33 దేశాల ఎంపిక..

ఈ 33 దేశాల ఎంపిక వెనుక ఒక వ్యూహాత్మక ఉద్దేశం ఉంది. బీజేపీ ఎంపీ అపరాజితా సారంగి వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ దేశాలలో 15 ఐరాస భద్రతా మండలి సభ్య దేశాలు (5 శాశ్వత సభ్య దేశాలు: అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్, 10 తాత్కాలిక సభ్య దేశాలు) ఉన్నాయి. మిగిలిన దేశాలు భవిష్యత్తులో భద్రతా మండలిలో చేరే అవకాశం ఉన్నవి లేదా అంతర్జాతీయ వేదికలపై భారత్ దృక్పథాన్ని సమర్థించే దేశాలు. విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ మంగళవారం (మే 20, 2025) ఈ బృందాలతో సమావేశమై, ఈ దేశాల ఎంపిక వెనుక ఉన్న వ్యూహాత్మక కారణాలను వివరించారు. ఈ దేశాలు ఐరాసలో భారత్ దౌత్య ప్రభావాన్ని పెంచడంలో, పాకిస్థాన్‌పై ఒత్తిడి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు.

### దౌత్య యుద్ధం లక్ష్యాలు

ఈ అఖిలపక్ష బృందాలు ఆయా దేశాలలో నిర్వహించే చర్చల ద్వారా కింది లక్ష్యాలను సాధించడానికి ప్రయత్నిస్తాయి..

పాకిస్థాన్ ఉగ్రవాద సహకారం బహిర్గతం: పహల్గాం దాడి వంటి ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ అందిస్తున్న మద్దతును ఆధారాలతో సహా వివరించడం.

ఆపరేషన్ సిందూర్ యొక్క న్యాయబద్ధత: భారత్ యొక్క దాడులు దేశ రక్షణ మరియు ఉగ్రవాద నిర్మూలన కోసం చేపట్టిన చట్టబద్ధమైన చర్యలని స్పష్టం చేయడం.

అంతర్జాతీయ మద్దతు సమీకరణ: ఐరాస భద్రతా మండలి, ఇతర అంతర్జాతీయ సంస్థలలో పాకిస్థాన్‌పై ఒత్తిడి తీసుకురావడానికి మద్దతు కూడగట్టడం.

భారత్ యొక్క శాంతి సందేశం: సీమాంతర ఉగ్రవాదాన్ని అంతం చేయడంలో భారత్ యొక్క నిబద్ధతను, శాంతి స్థాపనకు దాని సహకారాన్ని హైలైట్ చేయడం.

దౌత్య కార్యక్రమంలో సవాళ్లు..

ఈ దౌత్య యుద్ధం అనేక సవాళ్లను ఎదుర్కొంటుంది. పాకిస్థాన్, చైనా వంటి దేశాల మద్దతుతో ఐరాసలో తమ దృక్పథాన్ని బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తుంది. అదనంగా, కొన్ని దేశాలు భారత్, పాకిస్థాన్ మధ్య తటస్థ వైఖరిని అవలంబించవచ్చు. ఇది భారత బృందాలకు అడ్డంకిగా మారవచ్చు. అయినప్పటికీ, వివిధ రాజకీయ పార్టీల నుండి ప్రతినిధులను ఈ బృందాలలో చేర్చడం ద్వారా, భారత్ ఈ కార్యక్రమానికి జాతీయ ఐక్యత యొక్క సందేశాన్ని జోడించింది, ఇది అంతర్జాతీయ సమాజంలో దాని వాదనలకు బలాన్ని చేకూర్చవచ్చు.

# మావోయిస్టు కొత్త దళపతి ఎవరు?

**ఇంటర్నెట్‌డెస్క్:** మావోయిస్టు కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు మరణంతో ఇప్పుడా స్థానంలోకి ఎవరు రానున్నారనే అంశంపై ఇంటెలిజెన్స్ వర్గాలు దృష్టిపెట్టాయి. ప్రస్తుత దళం చుక్కానీ వంటి నాయకుడిని కోల్పోవడంతో.. ఆ స్థానం తీసుకోవడం కొత్తవారికి సవాళ్లతో కూడుకొన్న పనే. ఈ క్రమంలో రెండు పేర్లపై ఇంటెలిజెన్స్ వర్గాలు దృష్టిపెట్టాయి. వీటిలో తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజీ, మల్లోజుల వేణుగోపాల రావు అలియాస్ సోను పేర్లు తెరపైకి వచ్చాయి. ప్రస్తుతం తిరుపతి మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్‌కు అధిపతిగా ఉన్నారు. ఇది పార్టీ సాయుధ విభాగం. ఇక వేణుగోపాలరావు పార్టీ సైద్ధాంతిక విభాగానికి చీఫ్‌గా పనిచేస్తున్నట్లు భావిస్తున్నారు. వీరిలో తిరుపతి దళిత వర్గానికి చెందిన వ్యక్తి కాగా.. వేణుగోపాలరావు అగ్రకులానికి చెందినవారు. ఈ నేపథ్యంలో తిరుపతి పగ్గాలు చేపడితే.. దళితులతోపాటు.. ఆదివాసీల్లో పార్టీని బలంగా తీసుకెళ్లేందుకు వారికి అవకాశం లభిస్తుందని ఇంటెలిజెన్స్ వర్గాలు అంచనావేస్తున్నాయి. పార్టీకి గతంలో నాయకత్వం వహించిన మల్లోజుల కోటేశ్వరరావు, నంబాల కేశవరావుతో పోలిస్తే.. వీరిద్దరూ రెండో శ్రేణి నాయకులు. పాత తరం నాయకుల్లో చాలా మంది ఇప్పటికే చనిపోయారు. ప్రస్తుతం తిరుపతికి 62 ఏళ్లు కాగా.. వేణుగోపాలరావుకు 70 సంవత్సరాల వయస్సు. వీరిద్దరూ తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారే. తిరుపతిది జగిత్యాల కాగా.. వేణుది పెద్దపల్లి. ఇకఈ నేపథ్యంలో మావోయిస్టులు సాయుధ విభాగం నాయకుడి వైపు మొగ్గుతారా.. లేదా సైద్ధాంతిక విభాగం నాయకత్వాన్ని ఆమోదిస్తారా అన్నది కీలకమని ఇంటెలిజెన్స్



వర్గాలు భావిస్తున్నాయి. వీరిలో వేణుగోపాల్‌కు పార్టీలో సీనియర్ల మద్దతు ఉన్నట్లు భావిస్తున్నారు. ఎందుకంటే.. ఆయన పూర్వపు నాయకుడు మల్లోజుల కోటేశ్వరరావు సోదరుడు. ఇప్పటికీ పార్టీలో ఆయన్ను అతిపెద్ద నాయకుడిగా భావిస్తుంటారు. ఆ స్థానాన్ని వేణుగోపాల్ మాత్రమే భర్తీ చేయగలడని అంచనాలున్నాయి. ఇప్పటికే పార్టీలో ఉన్న పాతతరం నాయకులు ప్రభుత్వంతో చర్చల కోసం ఆయుధాలు వదిలి లొంగిపోవడానికి సిద్ధంగా లేరని అధికారులు చెబుతున్నారు. అబూజ్‌మడ్ అడువుల్లో బుధవారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు దళపతి నంబాల కేశవరావ్ అలియాస్ బస్వరాజ్ (70) మరణించారు. ఆయనతో పాటు మావోయిస్టు పత్రిక 'అవామ్-ఇ-జంగ్' ఎడిటోరియల్ బోర్డు సభ్యుడు సజ్జ వెంకటనాగేశ్వరరావు ఎలియాస్ నవీన్ (61), మావోయిస్టు కంపెనీ కాయ్7 కమాండర్ టిప్పు కూడా ఉన్నారు.

# ఉగ్రవాదం అంతానికే ఆపరేషన్ సిందూర్

**బికనీర్:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి ప్రతిగా భారత్ ఆపరేషన్ సిందూర్ పేరుతో 22 నిమిషాల్లోనే ప్రతీకారం తీర్చుకుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రతీ ఉగ్రవాద దాడికి పాకిస్తాన్ భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని ప్రధాన మోదీ హెచ్చరించారు. రాజస్థాన్‌లోని బికనీర్‌లో అమృత్ భారత్ స్టేషన్లను ప్రారంభించిన అనంతరం పలానాలో జరిగిన ప్రజా ర్యాలీలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ ఉగ్రదాడులకు పాల్పడుతున్న పాకిస్తాన్ భారీ మూల్యాన్ని చెల్లించాల్సి ఉంటుందని, అది ఆ దేశ సైన్యం, ఆర్థిక వ్యవస్థ భరించాల్సి వస్తుందన్నారు. పాక్ ఉగ్రవాదం ఎగుమతిని కొనసాగిస్తే, ఆ దేశం ఒక్క రూపాయి కోసం కూడా తడబడే పరిస్థితి వస్తుందని ప్రధాని మోదీ హెచ్చరించారు. భారతీయుల రక్తంతో ఆడితే పాకిస్తాన్ దానికి భారీ మొత్తంలో నష్టం చవిచూడాల్సి వస్తుందన్నారు.

ఉగ్రవాదం అంతానికే ఆపరేషన్ సిందూర్ చేపట్టామని, ఇకపై ఉగ్ర దాడి జరిగినట్లయితే, తక్షణమే దానికి కఠిన ప్రతిస్పందన ఉంటుందని ప్రధాని మోదీ హెచ్చరించారు.. ఇందుకు సమయాన్ని, విధానాన్ని, నిబంధనలను భారత సైన్యం స్వయంగా నిర్ణయిస్తుందన్నారు. అణ్వాయుధాల బెదిరింపులతో భారతదేశం వెనక్కి తగ్గబోదని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వ్యక్తులను, ప్రభుత్వాన్నీ వేరు చేయలేమని ప్రధాని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌లో 'స్టేట్', 'నాన్-స్టేట్ యాక్టర్స్' (గూండాలు) కలసి ఆడే ఆటలు ఇక కొనసాగవన్నారు. 22వ తేదీన జరిగిన పాక్ దాడికి ప్రతిగా 22 నిమిషాల్లో తొమ్మిది ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం చేశామని ప్రధాని పేర్కొన్నారు.



### పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం : ప్రధాని మోదీ

భారత్ ప్రతీకార దాడి చేస్తే ఫలితం ఎంత ఘోరంగా ఉంటుందో ప్రపంచానికి స్పష్టంగా చూపించామని, ప్రతి భారతీయుడు ఉగ్రవాదాన్ని నేలమట్టం చేయాలనే సంకల్పంతో ఉన్నారడన్నారు. భారత సైన్యం ప్రజల ఆశీర్వాదంతో ఆ సంకల్పాన్ని నెరవేర్చిందన్నారు. భారత ప్రభుత్వం మూడు దళాలకూ పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. పాకిస్తాన్‌ను మోకాళ్లపై సాగిలపడేలా చేయడానికి భారత సైన్యం చక్రవ్యూహం రచించిందని ప్రధాని మోదీ అన్నారు. 26 మంది ప్రాణాలను బలిగొన్న పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిగా మే 7న భారత్ ప్రతీకార సైనిక చర్య ప్రారంభించింది. ప్రభుత్వ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం ఈ ఆపరేషన్ సమయంలో జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే-ఎ-తోయిబా, హిజ్బుల్ ముజాహిదీన్ తదితర ఉగ్రవాద గ్రూపులతో సంబంధమున్న దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు.

## వక్ఫ్ పిటిషన్లపై సుప్రీం కోర్టు తీర్పు రిజర్వ్




**ఢిల్లీ:** వక్ఫ్ చట్ట సవరణపై స్టే విధించాలన్న అంశంపై సుప్రీంకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. గురువారం (మే22) ఈ పిటిషన్లపై బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ వాదనలు ఆసక్తికరంగా సాగాయి. ఈ కేసులో కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, రాజీవ్ ధావన్, అభిషేక్ మను సింఘ్వి వాదించారు. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం వక్ఫ్ బిల్లు సవరణ చట్టాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలన్న విజ్ఞప్తిపై ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం తన ఉత్తర్వులను రిజర్వ్ చేసింది.

## అణచివేతకు గురైన చోటే పోరాడాలి



**దిల్లీ:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిల్లీ యూనివర్సిటీని సందర్శించి విద్యార్థులతో ముఖాముఖీలో మాట్లాడారు. యూనివర్సిటీ నార్త్ క్యాంపస్‌లో పలువురు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులతో విద్యాపరమైన సమస్యలపై ఆయన చర్చించారు. విద్యార్థులు అన్నింటా ప్రాతినిధ్యం, సమానత్వం, విద్యాపరమైన న్యాయం వంటి పలు అంశాలపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా లోక్‌సభలో ప్రతిపక్షనేత సూచించారు. దిల్లీ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో విద్యార్థులు హాజరై తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజాస్వామ్యంలో విద్యార్థుల భాగస్వామ్యం, సమ్మిళిత విద్యాసంస్థల ప్రాముఖ్యతపై ప్రత్యేకంగా చర్చించినట్లు తెలుస్తోంది. అధ్యాపక పదవుల్లో బడుగు వర్గాల ప్రాతినిధ్యం లేకపోవడంపై ఈ సందర్భంగా విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నత పదవుల నియామకాలల్లో కూడా తమ వర్గాలపై చిన్నచూపు ఉందని వారు కాంగ్రెస్ నేతకు తెలిపారు. జాతీయ విద్యా విధానం కింద నైపుణ్యాభివృద్ధి కోర్సుల్లో కూడా అసమానతలు ఉన్నాయన్నారు. విద్యాపరంగా తమకు సరైన వసతులు కల్పించడం లేదని, గైర్హాజరు స్థితిగతులపై మార్కింగ్ చేపట్టకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. "విద్యార్థులు డా. బీఆర్ అంబేడ్కర్ సందేశాన్ని తప్పకుండా ఆచరించాలి.. విద్యార్థులు "చదవాలి, నిలదీయాలి, వ్యవస్థీకరించాలి". న్యాయమైన, సమగ్ర విద్యా పర్యావరణ వ్యవస్థను సృష్టించడంలో స్టూడెంట్స్ కీలక పాత్ర పోషించాలి. విద్యార్థుల పాత్ర తరగతి గదులకు బయట కూడా ఉండాలి. అణచివేతకు గురైన, ప్రాతినిధ్యం తక్కువైన చోట హక్కుల కోసం పోరాడాలి" అని కాంగ్రెస్ నేత వ్యాఖ్యానించారు. రన్యారావుకు 'వెడ్డింగ్ గిఫ్ట్' ఇచ్చారు: కర్ణాటక మంత్రిపై డీకే శివకుమార్ వ్యాఖ్యలు కాగా.. విద్యార్థులకు విలువైన సూచనలు, సలహాలు ఇచ్చినందుకు వర్సిటీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు రౌణాక్ ఖాత్రీ రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు.

## కోడ్ భాషలో చాటింగ్

**ముంబై :** దేశవ్యాప్తంగా పేలుళ్లకు కుట్ర కేసు విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అహం పేరుతో 12 మందితో సిరిజ్ ఓ గ్రూప్ ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, వరంగల్, విజయనగరం యువకులతో గ్రూప్ క్రియేట్ చేశాడు. సౌదీలో ఉన్న ఇమ్రాన్ ఆదేశాలతో అహం సంస్థను ఏర్పాటు చేశాడు సిరాజ్. అహం సంస్థ కోసం 40 లక్షల నగదును సిరాజ్‌కు పంపాడు ఇమ్రాన్. పేలుళ్లకు కేసులో సిరాజ్, సమీర్‌ను 5 రోజుల కస్టడీకి అనుమతించింది కోర్టు. సిరాజ్, సమీర్ రిమాండ్ రిపోర్టులో పోలీసులు కీలక అంశాలు ప్రస్తావించారు. సిరాజ్, సమీర్ ఫోన్ చాటింగ్స్ రిట్రీవ్ చేశారు పోలీసులు. ఇన్‌స్టాలో కోడ్ భాషలో సిరాజ్, సమీర్ మాట్లాడుకున్నారు. అమెజాన్ నుంచి పేలుడు పదార్థాలు కొనుగోలు చేయాలని చాటింగ్ చేశారు. విజయనగరంలో కెమికల్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని సిరాజ్ నిర్ణయించాడు. కెమికల్ ల్యాబ్‌కు అందరినీ తీసుకొచ్చి ప్రయోగాలు చేసేలా సిరాజ్ ప్లాన్ చేశాడు. ఆర్ఎస్ఎస్ నేతలను టార్గెట్ చేద్దామని యువకులకు తెలిపాడు సిరాజ్. అది సక్సెస్ అయిన తర్వాత మరిన్ని పనులు చేద్దామని సిరాజ్ ప్లాన్ చేశాడు. ప్లాన్ రెడీ అయ్యింది, అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నాం అంటూ చాటింగ్ చేశాడు. ఆర్డర్ చేసిన పేలుడు పదార్థాలను వీడియో చాటింగ్‌లో చూపెట్టుకున్నాడు సిరాజ్. 12 మంది కలిసి గ్రూప్ కాల్‌లో మాట్లాడుకుందామని తెలిపాడు సిరాజ్.

## తుర్కియేకి బలమైన సందేశం పంపాం - భారత్

**%ఇంటర్నెట్ డెస్క్:** ఆపరేషన్ సిందూర్ (%ాజూవతీఛఅశీఅ ాఱఅఅశీశీతీ%) సమయంలో పాకిస్థాన్‌కు తుర్కియే మద్దతుగా నిలవడాన్ని భారత్ తీవ్రంగా పరిగణిస్తున్న విషయం తెలిసిందే. ఇదే విషయాన్ని ఆ దేశానికి తెలియజేశామని, పాకిస్థాన్‌కు మద్దతిస్తే సీమాంతర ఉగ్రవాదాన్ని తుర్కియే ప్రోత్సహించినట్లు భావించాల్సి వస్తుందనే సందేశాన్ని పంపించామని దిల్లీ వెల్లడించింది. దశాబ్దాలుగా ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తున్న దాయాది దేశాన్ని తుర్కియే కట్టడి చేస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపింది. "సీమాంతర ఉగ్రవాదానికి మద్దతు నిలిపివేయాలని తన మిత్రదేశమైన పాకిస్థాన్‌ను తుర్కియే బలంగా కోరుతుందని ఆశిస్తున్నాం. దశాబ్దాలుగా కేంద్రీకృతమైన ఉగ్రవాద వ్యవస్థలపై గట్టి చర్యలు తీసుకోవాలి. భారత్‌పై ఉగ్రదాడులు చేసే సంస్థలు, వాటికి మద్దతిస్తున్న దేశాలపై తుర్కియే కఠినవైఖరి తీసుకోవాలి. ఉగ్రవాదం అంశంలో ఎర్డోగాన్ సర్కార్ గట్టిగా వ్యవహరిస్తే రెండు దేశాల మధ్య సంబంధాలు నిర్మితమవుతాయి" అని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌దీర్ జైస్వాల్ పేర్కొన్నారు. ఇటీవల సెలబీ ఏవియేషనపై చర్యలు తీసుకోవడంపై స్పందిస్తూ.. భారత్‌లోని తుర్కియే రాయబార కార్యాలయంతో చర్చిస్తున్నట్లు జైశ్వాల్ వెల్లడించారు. అయితే, ఆ నిర్ణయాన్ని బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ (%దీజూూ%) తీసుకుందన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. పాక్‌కు అండగా నిలిచిన తుర్కియేపై భారత్‌లో తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్న వేళ.. ఆ దేశానికి చెందిన విమానయాన సేవల సంస్థకు సెక్యూరిటీ క్లియరెన్స్ రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.

# 27 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్



**హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు శుభవార్త అందించేందుకు సిద్ధమవుతోంది. వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న సుమారు 27 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయడానికి జాబ్ క్యాలెండర్‌ను రీషెడ్యూల్ చేస్తూ కసరత్తు చేపట్టింది. ఈ నిర్ణయం రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. పోలీస్, ఇంజినీరింగ్, గ్రూప్?3, గ్రూప్?4, మరియు ఇతర డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం పకడ్బందీ వ్యూహంతో ముందుకు సాగుతోంది.రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌ను సమీక్షించి, దాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి రీషెడ్యూల్ చేస్తోంది. ఈ క్రమంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను గుర్తించి, నోటిఫికేషన్ల జారీకి సన్నాహాలు చేస్తోంది. ఈ ప్రక్రియలో పారదర్శకత మరియు వేగవంతమైన రిక్రూట్‌మెంట్‌కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు సమాచారం. ఈ ఉద్యోగాల భర్తీ ద్వారా రాష్ట్ర పరిపాలనా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, నిరుద్యోగ సమస్యను తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

**శాఖల వారీగా ఉంంంద్యోగాల వివరాలు**

ప్రభుత్వం భర్తీ చేయనున్న 27 వేల ఉద్యోగాలు వివిధ శాఖలకు సంబంధించినవి. ఈ పోస్టుల వివరాలు ఇలా ఉన్నాయి.

పోలీస్ శాఖ: సుమారు 14 వేల ఉద్యోగాలు. ఇందులో కానిస్టేబుల్, సబ్?ఇన్‌స్పెక్టర్ వంటి పోస్టులు ఉన్నాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలు, చట్టం అమలును మరింత బలోపేతం చేసేందుకు ఈ భర్తీ కీలకం.

ఇంజినీరింగ్ శాఖ: 2 వేల పోస్టులు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, సాంకేతిక ప్రాజెక్టులకు ఇంజినీర్ల నియామకం అవసరమని ప్రభుత్వం భావిస్తోంది.

గ్రూప్?3 మరియు గ్రూప్?4: వెయ్యి పోస్టులు. ఈ రెండు విభాగాలకు సిలబస్, అర్హతలు ఒకే విధంగా ఉండటంతో, ఒకే పరీక్ష ద్వారా ఈ ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ (జీపీవో): 7 వేల జనరల్ పర్పస్ ఆఫీసర్ (జీపీవో) పోస్టులు. వివిధ శాఖల్లో అడ్మినిస్ట్రేటివ్ అవసరాలను తీర్చడానికి ఈ పోస్టులు కీలకం.

గ్రూప్?3, గ్రూప్?4 కోసం ఒకే పరీక్ష

గ్రూప్?3, గ్రూప్?4 పోస్టులకు సంబంధించిన సిలబస్, అర్హతలు సమానంగా ఉండటం వల్ల, ఈ రెండు విభాగాలకు ఒకే పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ నిర్ణయం అభ్యర్థులకు సౌలభ్యం కల్పించడమే కాకుండా, రిక్రూట్‌మెంట్ ప్రక్రియను వేగవంతం చేస్తుంది. ఈ పరీక్షలో అభ్యర్థులు ఒకే సిలబస్ ఆధారంగా రెండు విభాగాలకు అర్హత సాధించే అవకాశం ఉంటుంది, దీనివల్ల సమయం, వనరులు ఆదా అవుతాయి.

రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో పారదర్శకత

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పర్యవేక్షించనుంది. నోటిఫికేషన్లు జారీ అయిన తర్వాత, అర్హతలు, సిలబస్, పరీక్షల తేదీల వివరాలను టీఎస్‌పీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో ప్రకటించనుంది. ఈ ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించడానికి ఆన్‌లైన్ అప్లికేషన్ విధానం, డిజిటల్ హాల్ టికెట్లు, మరియు ఫలితాల ప్రకటనలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులో ఉంటాయి.

అదనంగా, ఈ భర్తీ ప్రక్రియలో రిజర్వేషన్ నిబంధనలను కచ్చితంగా పాటించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర వర్గాలకు చెందిన అభ్యర్థులకు నిబంధనల ప్రకారం రిజర్వేషన్‌లు కల్పించబడతాయి.

**యువతకు ఆశాకిరణం..**


ఈ 27 వేల ఉద్యోగాల భర్తీ నిర్ణయం రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా రాష్ట్ర ఆర్థిక, సామాజిక అభివృద్ధిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఉద్యోగాల భర్తీ వల్ల రాష్ట్ర పరిపాలనా వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని, అదే సమయంలో యువతకు కొత్త అవకాశాలు లభిస్తాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఖమ్మంలో దుర్గం చెరువు తరహా కేబుల్ బ్రిడ్జి

**ఖమ్మం,:** హైదరాబాద్ దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి నగరంలో ఒక ప్రముఖ పర్యాటక ప్రదేశంగా మారింది. రాత్రి వేళల్లో వెలిగే రంగురంగుల విద్యుద్దీపాలతో ఇది సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తూనే.. ఒక అద్భుతమైన దృశ్యంగా నిలుస్తుంది. అటువంటి కేబుల్ బ్రిడ్జినే ఖమ్మం పట్టణంలోనూ అందుబాటులోకి రానుంది.ఖమ్మం నగరంలో దుర్గం చెరువు తరహాలో మున్నేరు నదిపై నిర్మిస్తున్న సుందరమైన కేబుల్ బ్రిడ్జి పనులు వేగంగా జరుగుతున్నాయి. దాదాపు రూ.180 కోట్ల వ్యయంతో రూపుదిద్దుకుంటున్న ఈ వంతెన ఖమ్మం నగరానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపును తీసుకురానుంది. వాహనాల రాకపోకలతో పాటు పర్యాటకులు సేదతీరేందుకు వీలుగా విశాలమైన ఫుట్‌పాత్‌లు, రంగురంగుల విద్యుత్ దీపాలు, ఇతర ఆకర్షణీయమైన హంగులు ఏర్పాటు చేయనున్నారు.వచ్చే వర్షాకాలం నాటికి వంతెన పిల్లర్లు స్లాబ్ స్థాయికి చేరుకునేలా పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గత ఏడాది వరదల కారణంగా పనులు నిలిచిపోయినప్పటికీ.. ఈసారి వరదలను తట్టుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే నదికి ఇరువైపులా 15 పిల్లర్ల నిర్మాణం పూర్తయింది. వీటిపై కాంక్రీట్ స్లాబ్‌లను అమర్చే ప్రక్రియ జరుగుతోంది. వంతెనపై నాలుగు వరుసల రోడ్డు నిర్మాణానికి అవసరమైన 128 కాంక్రీట్ సెగ్మెంట్లలో 50 శాతం ఇప్పటికే అమర్చారు.ముఖ్యంగా, నది మధ్యలో నిర్మించాల్సిన రెండు ప్రధాన పిల్లర్లు (ఖ-7, ఖ-8), వీటిపైనే వంతెన తీగల నిర్మాణం ఆధారపడి ఉంటుంది, వాటి కాంక్రీట్ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ ప్రత్యేకమైన కేబుల్ బ్రిడ్జి నమూనా నది మధ్యలో ఎక్కువ పిల్లర్ల అవసరాన్ని తగ్గిస్తుంది. కేవలం ఈ రెండు పిల్లర్ల నుండి అమర్చే బలమైన కేబుల్ బ్రిడ్జి పూర్తి భారాన్ని మోస్తాయి. బ్రిడ్జి 21 మీటర్ల వెడల్పుతో, మధ్యలో డివైడర్‌తో పాటు నాలుగు వరుసల రహదారిని, ఇరువైపులా ఫుట్‌పాత్‌లను కలిగి ఉంటుంది. ప్రస్తుతం పాత వంతెనపై రాకపోకలు నిలిపేశారు. అప్రోచ్ రోడ్డు పనులు వేగంగా జరుగుతుండగా.. త్వరలోనే రాకపోకలను పునరుద్ధరించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. ఈ తీగల వంతెన పూర్తయితే ఖమ్మం నగరం ఒక కొత్త పర్యాటక ప్రాంతంగా మారుతుందని అధికారులు చెబుతున్నారు.

# హడావిడిగా నోటీసులు ఎందుకు

**హైదరాబాద్ :** తెలంగాణ పాలిటిక్స్ ఇంట్రెస్టింగ్‌గా మారుతున్నాయి. ప్రతిపక్ష పార్టీలకు చెందిన ముగ్గురు నేతల టార్గెట్‌గా కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ ముగ్గురు విషయంలో కీలక అస్త్రం లభించడంతో..ప్రయోగించేందుకు రంగం సిద్ధమైందన్న టాక్ తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు హాట్ టాపిగ్గా మారింది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు, బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ టార్గెట్‌గా ఉచ్చు బిగించేందుకు రేవంత్ సర్కార్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుందట.భాగంగానే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, ఈటెల రాజేందర్‌లను విచారణకు పిలవాలని సర్కార్ నిర్ణయించిందట. అందుకే ఆఘమేఘాల మీద జస్టిస్ పినాకిని చంద్రఘోష్ కమిషన్ విచారణకు హాజరుకావాలంటూ ఈ ముగ్గురికి విడి విడిగా నోటీసులు జారీ చేసిందట. ఇంత హడావుడిగా నోటీసులు ఎందుకు జారీచేసింది..? దాని వెనుక అసలేం జరగిందన్న దానిపై ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఉత్కంఠ రేపుతోంది.కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై తెలంగాణ ప్రభుత్వం గతేడాది మార్చిలో జస్టిస్ పినాకిని చంద్రఘోష్ ఆధ్వర్యంలో కమిషన్‌ను నియమించింది. 3 నెలల్లో విచారణ పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని కమిషన్ కు ప్రభుత్వం గడువు విధించింది. కానీ నేటికీ విచారణ పూర్తికాకపోవడంతో ఇప్పటివరకు ఐదుసార్లు గడువు పెంచింది. విచారణలో భాగంగా కమిషన్ క్షేత్రస్థాయిలో ఫీల్డ్ విజిట్ చేయడంతో పాటు ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వామ్యమైన అధికారులందరిని పిలిచి బహిరంగ విచారణ చేసింది.అలాగే ప్రజల నుంచి కూడా సమాచారం సేకరించింది. చివరకు ఐఏఎస్‌లను సైతం బహిరంగ విచారణ చేసింది. ప్రాజెక్టు విషయంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ..ఎన్‌డీఎస్ఏ, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విచారణ జరిపిన విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ సైతం నివేదికలు ఇచ్చాయి. వీటన్నింటి ఆధారంగా జస్టిస్ చంద్రఘోష్ నివేదికను సైతం సిద్ధం



ఎన్ఫోర్స్‌మెంట్ నివేదికలతో పాటు ఇంజనీర్లు, ఐఏఎస్‌లు ఇచ్చిన వివరణల ఆధారంగా రిపోర్ట్ ఇవ్వాలని భావించింది. కానీ తాజాగా తన ఆలోచనను మార్చుకున్న కమిషన్..పొలిటికల్ లీడర్లను సైతం విచారణకు పిలవాలని డిసైడ్ అయిందట. అందుకే ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వామ్యమైన ఈ ముగ్గురిని విచారణ చేయకపోతే.. అసంపూర్తిగా ఉంటుందనే ఆలోచనతో ఓ నిర్ణయానికి వచ్చిన కమిషన్ తాజాగా కేసీఆర్, హరీశ్ రావు, ఈటల రాజేందర్లకు నోటీసులు జారీ చేసింది. జూన్ 5న కేసీఆర్, జూన్ 6న హరీశ్ రావు, జూన్ 9న ఈటల విచారణకు హాజరుకావాలంటూ నోటీసుల్లో పేర్కొంది కమిషన్.మొత్తంమీద ప్రతిపక్షానికి చెందిన ముగ్గురు కీలక నేతలు కేసీఆర్, హరీష్‌రావు, ఈటెల రాజేందర్‌లను విచారణ చేసేందుకు కాళేశ్వరం కమిషన్ సిద్ధం కావడంతో తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కినట్లు అయింది. విచారణకు రావాలని కమిషన్ అయితే ముగ్గురు నేతలకు నోటీసులైతే జారీచేసింది. కానీ ఆ ముగ్గురు నేతలు అసలు కమిషన్ ముందు విచారణకు హాజరవుతారా లేదా అన్నది ఇప్పుడు ఉత్కంఠగా మారే అవకాశం ఉంది. ఒకవేళ ముగ్గురు నేతలు గనుక కమిషన్ ముందు విచారణకు హాజరైతే..తెలంగాణ పాలిటిక్స్ మరోసారి హాట్ హాట్‌గా మారనున్నాయి. మునుముందు ఈ వ్యవహారం ఎటువైపుకు దారితీస్తుందనేది చూడాల్సి ఉంది

చేసినట్లు తెలుస్తోంది. ఈ నెలాఖరుతో కమిషన్ గడువు ముగియనుండటంతో ప్రభుత్వానికి నివేదిక ఇచ్చేందుకు సిద్ధమైంది. కానీ ఇంతలో ఆల్ ఆఫ్ సడెన్‌గా ప్రభుత్వం మరో రెండు నెలల గడువు పెంచుతూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.కమిషన్ గడువు మరోసారి పెంచడంతో రకరకాల ఊహాగానాలు మొదలయ్యాయి. పొలిటికల్ లీడర్లను విచారించాలన్న ఆలోచనలో భాగంగానే గడువు పెంచారనే చర్చ నడుస్తోంది. కమిషన్ విచారణలో భాగంగా ఐఏఎస్‌లు..పూర్తిగా గత ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకే పనిచేశామని వివరణ ఇచ్చారు. దీంతో అప్పట్లోనే పొలిటికల్ లీడర్లను కూడా విచారణకు పిలవాలని కమిషన్ భావించింది. కానీ లీగల్ సమస్యలను ద్రుష్టిలో పెట్టుకొని కమిషన్ ఆ ఆలోచనను విరమించుకుంది.ఎన్‌డీఎస్ఏ, విజిలెన్స్

## రగులుతున్న తెలంగాణ రాజకీయం

-మొదటిపేజీ తరువాయి

రాజేంద్ర, హరీష్‌రావుకు నోటీసులు జారీ చేసింది. ప్రాజెక్టుపై నెలకొన్న అనుమానాలపై సమాధానం చెప్పాలని పేర్కొంది. ఇదే ఇప్పుడు తెలంగాణలో రాజకీయ రచ్చకు కారణమైంది. దీనిపై బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. నోటీసు వచ్చినప్పటి నుంచి బీఆర్ఎస్ నేతలంతా ప్రెస్‌మీట్లు పెట్టి ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బురదజల్లేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభిప్రాయపడ్డారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి చేస్తున్న కుట్రగా అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీకి పాలన చేతకాదని, ఇచ్చిన హామీల నుంచి ప్రజలను డైవర్ట్ చేసేందుకు ఈ కుటిలయత్నం చేస్తున్నారని అన్నారు. దీన్నిపై కచ్చితంగా పోరాటం చేస్తామని పేర్కొన్నారు. తెలంగాణలో రేవంత్ సర్కారు 20 నుంచి 30 వరకు కమీషన్లు లేనిదే ఏ పని చేయడం లేదని కేటీఆర్ అన్నారు. తమ ప్రభుత్వంలో లంచాలు లేనిదే ఏ పని కావడం లేదని మంత్రులు, ఎమ్మెల్యేలే బహిరంగంగా అంగీకరిస్తున్నారని అన్నారు. ఇవీ, పథకాలపై ప్రజల నుంచి వస్తున్న ఒత్తిడి నుంచి డైవర్ట్ చేయడానికే కాళేశ్వరం కమిషన్ నోటీసులు డ్రామా తెరపైకి తెచ్చారని అన్నారు. ఇదో చిల్లర ప్రయత్నమని అన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీస్తూనే ఉంటారని అన్నారు. ఈ నోటీసులపై మాజీ మంత్రి ఈటల రాజేంద్ర మాట్లాడుతూ ఇలాంటి వాటికి భయపడే ప్రసక్తి లేదన్నారు. నోటీసులు అందితే కచ్చితంగా కమిషన్‌కు సహకరిస్తామని ఓ ఛానల్‌తో మాట్లాడుతూ అన్నారు. చట్టాలపై తమకు గౌరవం ఉందని చెప్పుకొచ్చారు. ఇలాంటి చిల్లర ప్రయత్నాలతో తనను భయపెట్టలేరని అభిప్రాయపడ్డారు. అప్పట్లో ఆ శాఖ కార్యదర్శిగా ఉన్న వ్యక్తే ఇప్పుడు సీఎస్‌గా ఉన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ నేతలకు పాలనపై పట్టు లేదని అందుకే చిల్లర ప్రయత్నాలతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. కాళేశ్వరం విషయంలో నోటీసులు ఇచ్చినందున ప్రభుత్వం బీజేపీ, బీఆర్ఎస్ కక్ష పెంచుకున్నారని ఆరోపించారు కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి. అందుకే తెలంగాణ ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. చట్టానికి లోబడే అందరికీ నోటీసులు ఇచ్చారని ఈ విషయాన్ని మర్చిపోయి ప్రభుత్వంపై కక్షసాధింపులకు దిగబోతున్నారని కామెంట్ చేశారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్, టీడీపీ కూటమిగా పోటీ చేయబోతున్నాయని అన్నారు. ప్రజాప్రభుత్వ రాకుండా గట్టి ప్రయత్నాలు జరుగుతున్నట్టు అనుమానం వ్యక్తం చేశారు. అసలు కేసీఆర్‌తోపాటు మాజీ మంత్రులకు ఘోష్ కమిటీ ఇచ్చిన నివేదికతో ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు మల్లు రవి. ఇస్తే సమాధానం చెప్పాలని ఎంతో మంది మాజీ ముఖ్యమంత్రులు జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. ఇదేం ఈ దేశంలో కొత్తకాదని వివరించారు. ఇప్పుడు కూడా తప్పు చేయలేదని కమిషన్ ముందుకెళ్లి నిరూపించుకోవాలని సూచించారు. విచారణకు సహకరించి తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలన్నారు. కాళేశ్వరంలో జరిగిన అక్రమాలపై జూన్ ఐదో తేదీ విచారణకు రావాలని మాజీ సీఎం కేసీఆర్‌కు ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఆరో తేదీని హరీష్‌రావును పిలిచింది. ఏడో తేదీన ఈటలకు టైం ఇచ్చింది. ఈ నోటీసుల సంగతి వెలుగు చూసిన వెంటనే కేసీఆర్, హరీష్‌రావు సమావేశమై చర్చించారు. ఈ కమిషన్ ఎదట హాజరవుతారా లేదా అనేది ఆసక్తిగా మారింది.


## 'సీఎం రేవంత్ పనైపోయింది.. అదొక లొట్టపీసు కేసు'

-మొదటిపేజీ తరువాయి

జూపల్లి కృష్ణారావు ఫొటోలు ఉన్నాయి. వీరిలో ఎవరు మిస్ వరల్డ్ అర్థం కావడం లేదు. కమిషన్లు దండుకోవడమే ఈ ప్రభుత్వం పనిగా పెట్టుకుంది.కేసీఆర్ వరంగల్‌కు కదలగానే ఈ ప్రభుత్వానికి భయం పట్టుకుంది. అందుకే కమిషన్ నోటీసుల పేరుతో డైవర్ట్ పాలిటిక్స్ చేసేందుకు సిద్ధమయ్యారు.కాళేశ్వరం ప్రాజెక్టు గురించి నిజం నిలకడగా తెలుస్తుంది.ఏ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనైపోయింది. లొట్టపిసు కేసులతో ఏం కాదు. కోటిమంది మహిళలను కోటీశ్వరలను చేస్తామని అంటున్నారు. అవి అలవికాని హామీలు. ప్రతిపక్షంలో ఉంటూ రేవంత్ నిద్ర పట్టకుండా చేస్తున్నాం. ఇచ్చిన హామీల్ని అమలు చేయాలని నిలదీస్తున్నాం' అని అన్నారు. జూన్ ,జూలైలో బీఆర్ఎస్ నూతన మెంబర్షిప్ ప్రారంభమవుతుంది. ఆ తరువాత శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయి. పార్టీ బలోపేతం కోసం అందరం కలిసి కట్టుగా చేయాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ దిశా నిర్దేశం చేశారు.

## దర్శనం కోసం మహబూబ్‌నగర్ భక్తుల న్యాయపోరాటం?

**వినియోగదారుల కమిషన్ తీర్పుతో దిగొచ్చిన టీటీడీ**



**మహబూబ్ నగర్ :** కోవిడ్ కారణంగా శ్రీవారి సేవల్లో పాల్గొన లేకపోయిన భక్తులకు వినియోగదారుల కమిషన్ తీర్పుతో న్యాయం జరిగింది. మేల్‌చాట్ వస్త్ర సేవకు బదులు బ్రేక్ దర్శనంలో పాల్గొనడానికి అవకాశం కల్పిస్తామన్న టీటీడీపై భక్తులు న్యాయపోరాటం చేశారు. చివరకు కమిషన్ హెచ్చరికతో తప్పు దిద్దుకున్నారు.తిరుమల శ్రీవారి సన్నిధిలో నిర్వహించే తిరుప్పావడ, మేల్‌ఛాట్ వస్త్ర సేవల్లో పాల్గొనడానికి తీవ్రమైన పోటీ ఉంటుంది. ఈ క్రమంలో 2021లో సేవల్లో పాల్గొనేందుకు 2008లో ఓ భక్తుడు దరఖాస్తు చేసుకున్నాడు. టీటీడీ లక్కీ డ్రాలో అతనికి అవకాశం దక్కింది.కోవిడ్ కారణంగా తిరుమలలో సేవల్ని రద్దు చేయడంతో ఆ భక్తుడికి మేల్‌ఛాట్ వస్త్ర సేవల్లో పాల్గొనే అవకాశం దక్కలేదు. కోవిడ్ ఆంక్షల కారణంగా ఆర్జిత సేవల్ని రద్దు చేయడంతో ఆ తర్వాతి కాలంలో తిరుప్పావడం, మేల్‌ఛాట్ సేవల్లో పాల్గొనేందుకు అనుమతించలేమని టీటీడీ తేల్చేసింది.టీటీడీ తీరుపై మహబూబ్‌నగర్‌కు చెందిన భక్తుడు విని యోగదారుల కమిషన్‌ను ఆశ్రయించి విజయం సాధిం చారు. తెలంగాణలోని మహబూబ్‌నగర్‌కు చెందిన వ్యాపారవేత్త శెట్టి చంద్రశేఖర్ దంపతులతో పాటు, వారి కుమా రుడు, కోడలు తిరుమల శ్రీవారికి ప్రతి గురువారం నిర్వహించే తిరుప్పావడ, శుక్రవారం నిర్వహించే మేల్ చాట్ వస్త్ర సేవల్లో పాల్గొనేందుకు దరఖాస్తు చేసుకున్నారు.2008 నవంబరు 26న రూ.21,250తో టీటీడీ పేరిట డీడీ తీసి లేఖతో సహా తిరుమల పేష్కార్ కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్నారు. స్లాట్ బుకింగ్ ప్రకారం 2021 సెప్టెంబరు 10న సేవల్లో పాల్గొనేందుకు వారికి సేవల్ని కేటాయించారు. 2021లో వారికి కేటాయించిన స్లాట్ బుకింగ్ కోవిడ్ కారణంగా రద్దు చేశామని, దాని స్థానంలో వారికి బ్రేక్ దర్శనానికి అవకాశం కల్పిస్తామని టీటీడీ అధికారులు తెలిపారు.తిరుప్పావడ, మేల్‌చాట్ వస్త్ర సేవల కోసం దాదాపు 12ఏళ్లు ఎదురు చూశామని టీటీడీ ప్రతిపాదన సహేతుకంగా లేదంటూ చంద్రశేఖర్ మహబూబ్ నగర్ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌లో ఫిర్యాదు చేశారు. భక్తుల దరఖాస్తు మేరకు శ్రీవారి సేవల్లో పాల్గొనే అవకాశం కల్పించాలని, అలా కాకుంటే రెండు జంటలకు రూ.10 లక్షల చొప్పున చెల్లించాలని కమిషన్ న్యాయమూర్తి ఎం. అనూరాధ 2024 మే 8న తీర్పునిచ్చారు.జిల్లా కమిషన్ తీర్పును టీటీడీ సవాల్ చేసింది. రాష్ట్ర వినియోగ దారుల కమిషన్‌ను ఆశ్రయించడంతో వివాదాన్ని జిల్లా కమిషన్‌లోనే తేల్చుకోవాలని సూచించింది. మే 15న జరిగిన విచారణలో గతంలో ఇచ్చిన తీర్పునకు కట్టుబడి ఉంటారో, తీర్పులో 50% డిపాజిట్ చేస్తారో తేల్చుకోవాలని న్యాయమూర్తి ఆదేశించారు. కమిషన్ ఆదేశాలతో చంద్రశేఖర్ దంపతులతో పాటు అతని కొడుకు, కోడలికి ఆగస్టు 14, 15 తేదీల్లో శ్రీవారి సేవల్లో పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తూ టికెట్లను పంపారు.

# గులాబీకి స్వామి భక్తి.. ఆ ఐపీఎస్‌లపై చర్చ

**వరంగల్ :** ఓరుగల్లు వేదికగా జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి కంటిమీద కునుకు లేకుండా చేస్తోందన్న టాక్ హస్తం పార్టీనేతల్లో విన్పిస్తోంది. అంచనాలకు మించి వచ్చిన జనం ఒక వైపు, సభ నిర్వహణ తీరు ప్రజా వ్యతిరేకతకు అద్దంపట్టే కాషన్ అని ఇంటలిజెన్స్ వర్గాలు ఇచ్చిన నివేదిక మరో వైపు ప్రభుత్వాన్ని అంతర్మథనంలో పడేసిందట.హస్తినలోని టెన్ జన్ పథ్ లో దీనిపైనే హాట్ హాట్ గా చర్చ జరుగుతోందట. వేగులు వెంట వెంటనే తెలంగాణ ఇన్ ఫోని రాహుల్ గాంధీ చెవిలో వేస్తున్నారట. దీంతో పార్టీ హైకమాండ్ ఒక్కసారిగా అలర్ట్ అయి గ్రౌండ్ రియాల్టీని తెలుసుకునేందుకు ఇంచార్జ్ లను రంగంలోకి దించిందట. ఇంకేముంది సీఎం రేవంత్ రెడ్డి ఆదేశంతో పార్టీతో పాటు అన్ని సోర్స్ లు యాక్టివ్ అయి పోస్టు మార్టంలో పడ్డాయట.ఇందులో ఆసక్తికరంగా ఓ పోలీస్ అధికారి ఓవర్ యాక్షన్ తెరపైకి రావడంతో సర్కార్ వెంటనే రియాక్ట్ అయి రంగంలోకి దిగింది. ఔత్సాహిక అధికారులకు సడెన్ సర్ ప్రైజ్ లను గిఫ్ట్ గా ఇస్తోంది. గులాబీ రజతోత్సవ సభ అనుమతి వ్యవహారంలో సదరు అధికారి మౌఖిక ఆదేశం, గ్రీన్ సిగ్నల్ వల్లనే బీఆర్ఎస్ దూకుడుగా వ్యవహరించిందని భావించిన కాంగ్రెస్ అగ్గిమీద గుగ్గిలమవుతోంది. అందుకు ప్రస్తుతం పోలీస్ శాఖలో జరుగుతున్న పరిణామాలే అద్దం పడుతున్నాయన్న టాక్ విన్పిస్తోంది.సభా ప్రాంగణంలో జరిగిన పూడ్చివేతలు, భారీ ఎత్తున మొరం తవ్వకాలపై అధికార పార్టీ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యక్ష పోరాటానికే దిగారు. సహజ సిద్ధమైన పెద్దవాగు, దేవాదుల కాల్వల పూడ్చివేత, పొలాల్లో జరిగిన హద్దురాళ్ల తొలగింపుపై తీవ్రంగా స్పందించిన అధికార పార్టీ..హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య సహా ఇరిగేషన్, రెవెన్యూ, ఫారెస్ట్, విద్యుత్, మైన్స్ అండ్ జియాలజీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసింది. 1500 ఎకరాల పంట పొలాల్లో నిర్వహించే సభ నిర్వహణ విషయంలో ఇరిగేషన్, రెవెన్యూ, ఫారెస్ట్, విద్యుత్, మైన్స్ అండ్ జియాలజీ శాఖల ప్రమేయం లేకుండానే ఓ అధికారి ఓవర్ యాక్షన్ మూలంగా



జరగాల్సిన తతంగం అంతా జరిగిపోయిందని ప్రభుత్వం ఓ నిర్ధారణకు వచ్చిందట.గులాబీ సభపట్ల అత్యుత్సాహం ప్రదర్శించిన ఆ అధికారి అలా ఎందుకు చేశారన్న దానిపై ప్రభుత్వం కూపీ లాగిందట. అయిత తన చిరకాల వాంఛ నెరవేర్చిన మాజీల పట్ల స్వామి భక్తి చాటుకున్నారనే విషయం ప్రభుత్వానికి చాలా ఆలస్యంగా బోధ పడిందట. అందుకే బిఆర్ఎస్ మాజీలకు పరోక్ష సహాకారం అందించారని ఇంటలిజెన్స్ నివేదిక బయటపెట్టింది. దీంతో స్వామిభక్తి చాటుకున్న సదరు అధికారికి సడెన్ సర్ ప్రైజ్ ఇచ్చిందనే చర్చ జరుగుతోంది.సదరు సార్వడు ట్రాక్ రికార్డు చూసిన ప్రభుత్వం సరైన సీట్లో కూర్చోబెట్టి సెటిల్ చేయాలనుకుందట. అందుకే ఏ శాఖ పేరు చెబితే హైదరాబాద్ లో రాజకీయ పక్షాలు ఒంటికాలిపై లేస్తున్నాయో అదేశాఖ కుర్చీలో సైలెంట్ గా కూర్చో బెట్టారట. ఆ అధికారికి అది తగిన పోస్టింగే అంటూ అటు పోలీస్ శాఖలోనూ, ఇటు ప్రజా ప్రతినిధుల్లోనూ చర్చ జరుగుతోంది.ఈ వ్యవహారంలో డబుల్ గేమ్ ఆడిన అధికారులందరికి ట్రాన్స్ ఫర్స్ గిఫ్ట్ ను సర్కార్ సైలెంట్ గా చేరవేస్తుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. సార్ చేసిన స్వామి భక్తి అన్ని శాఖల బాస్ ల సీట్ల కిందకు నీళ్లు తెస్తోందట. దీంతో ఆయా అధికారుల కాళ్ల కింద భూమి కదులుతోందనే ప్రచారం జరుగుతోంది. అలా ఒక్కో ట్రాన్స్ ఫర్ చాలా సైలెంట్ గా జరిగిపోతోందట. ఏ క్షణంలో ఎవరికి సర్కార్ నుంచి రిటన్ గిఫ్ట్ వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందట.మొత్తానికి ఒకే ఒక్కడు చేసిన స్వామిభక్తి పని?డిపార్ట్ మెంట్ మొత్తాన్ని షేక్ చేస్తోందట. మరోసారి ఎవరైనా ఇలాంటి పనులు చేస్తే దాని రిజల్ట్ ఇలా ఉంటుందనే రేంజ్ లో సర్కార్ చాలా వ్యూహాత్మకంగా పావులు కదిపిందన్న చర్చ రాజకీయవర్గాల్లో జరుగుతోంది.

# పెరగనున్న భూముల ధరలు

**హైదరాబాద్ :** తెలంగాణలో రియల్ ఎస్టేట్ వృద్ధితో భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. అయితే ప్రభుత్వ రికార్డుల్లో మాత్రం తక్కువ విలువలు ఉండటంతో సర్కార్ ఆదాయానికి గండి పడుతోంది. ఈ వ్యత్యాసాన్ని తగ్గించి, ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం భూముల మార్కెట్ విలువలను సవరించాలని నిర్ణయించింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలతో మార్కెట్ విలువల కేంద్ర మదింపు సలహా కమిటీ దీనిపై చర్చించింది. ప్రైవేట్ ఏజెన్సీ నివేదిక ఆధారంగా, పెంపు శాస్త్రీయంగా ఉండాలని సూచించారు. త్వరలోనే పెంపుపై తుది నిర్ణయం వెలువడనుంది.తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగం వేగంగా వృద్ధి చెందుతోంది. భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. అయితే మారు మూల పల్లెల్లోనూ ఎకరం లక్షల్లో పలుకుతుండగా.. ప్రభుత్వ రికార్డుల్లోని వాటి విలువలు తక్కువగా ఉంటుంది. దీంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి పడుతోంది. భూముల మార్కెట్ విలువ, రిజిస్ట్రేషన్ వాల్యూ మధ్య వ్యత్యాసాన్ని తగ్గించి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. భూముల మార్కెట్ విలువలను పెంచేందుకు వేగంగా అడుగులు వేస్తోంది.ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో జరిగిన వనరుల సమీకరణ సమావేశంలో భూముల విలువ పెంపుపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు సూచించారు. దీనితో రాష్ట్ర స్థాయిలో మార్కెట్ విలువల కేంద్ర మదింపు సలహా కమిటీ సమావేశమై ఈ అంశంపై చర్చించింది. గతంలోనే ఒక ప్రైవేట్ ఏజెన్సీతో భూముల విలువ పెంపుపై అధ్యయనం చేయించిన ప్రభుత్వం, ఆ నివేదిక ఆధారంగా ఆదాయాన్ని పెంచే మార్గాలను పరిశీలించాలని రిజిస్ట్రేషన్ శాఖకు సూచించింది. పలు దఫాలు సమావేశమైన అధికారులు తమ అభిప్రాయాలను



ప్రభుత్వానికి నివేదించారు. రకరకాల కారణాలతో వాయిదా పడుతూ వస్తున్న ఈ విలువ పెంపుపై త్వరలోనే నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది. తాజాగా నివేదిక ఇవ్వాలని కోరడంతో పెంపు ఖాయమనే చర్చ జరుగుతోంది.రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ చైర్మన్‌గా, జాయింట్ ఐజీ కన్వీనర్‌గా వ్యవహరించే లో సీసీఎల్ఏ కార్యదర్శి, ఇతర శాఖల అధికారులు సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ భూముల మార్కెట్ విలువలను సమీక్షించి, అవసరమైన సిఫార్సులతో ప్రభుత్వానికి నివేదిక అందజేస్తుంది. మంగళవారం రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయంలో సీవీఏసీ సమావేశమై మార్కెట్ విలువలపై చర్చించింది. త్వరలో మరోసారి సమావేశమై పూర్తి స్థాయి నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది. భూముల విలువలను ఎంత పెంచాలనేది ప్రభుత్వమే నిర్ణయించుకోవాలని, అయితే ఈ పెంపు శాస్త్రీయంగా ఉండాలని థర్డ్ పార్టీ ఏజెన్సీ తన నివేదికలో పేర్కొంది.అధికారులు తయారు చేసిన నివేదిక శాస్త్రీయంగా ఉందా, భూముల వాస్తవ ధరలకు, పుస్తక విలువలకు మధ్య ఉన్న వ్యత్యాసం ఎంత, దానిని సవరించాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, శాస్త్రీయంగా పెంచడం వల్ల కలిగే ప్రయోజనాలు వంటి అంశాలపై ఏజెన్సీ తన అభిప్రాయాన్ని తెలియజేసింది. ఈ నిర్ణయం ప్రభుత్వానికి అదనపు ఆదాయాన్ని సమకూర్చడమే కాకుండా.. భూముల మార్కెట్ విలువలను వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా తీసుకురావడంలో సహాయపడతాయని అధికారులు భావిస్తున్నారు.

# 25 మెట్రిక్ టన్నుల పండ్లు తిరస్కరణకు రీజనేంటీ

**ముంబై:** భారత మామిడిని అగ్రరాజ్యం అమెరికా తిరస్కరించడం చర్చనీయాంశంగా మారింది. అమెరికా నిర్ణయం వల్ల మన రైతులు భారీగా నష్టపోవాల్సి వచ్చింది. ఏకంగా 15 మామిడి షిప్ మెంట్లను తిరస్కరించడంపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అసలు అమెరికా ఇలా ఎందుకు చేసింది? తప్పు ఎవరిది? అనేది హాట్ టాపిక్ గా మారింది. కాగా, అమెరికన్ ఇన్ స్పెక్టర్లు ప్రామాణిక తనిఖీ ప్రోటోకాల్‌ను పాటించడంలో విఫలమయ్యారని భారత్ ఆరోపించింది. ఈ విధానపరమైన లోపం వల్ల ఎగుమతిదా రులు మామిడి సరుకును అక్కడే ధ్వంసం చేయాల్సి వచ్చిందని, గణనీయమైన ఆర్థిక నష్టం కలిగిందని వాపోయింది.మామిడి పండ్లు త్వరగా పాడైపోయే స్వభావం, తిరిగి పంపే రవాణ ఖర్చు ఎక్కువగా ఉండటం వల్ల? అమెరికాలో తిరస్కరించబడిన పండ్లను అక్కడే నాశనం చేయాలని ఎగుమతిదారులు నిర్ణయించారు. ఫలితంగా రూ.4 కోట్లు నష్టం వాటిల్లిందని అంచనా. ముంబైలో మామిడి ఎగుమతులకు కీలకమైన ఇర్రేడియేషన్ సౌకర్యాలలో ఒకటైన మహారాష్ట్ర రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ బోర్డు దీనిపై స్పందించింది. "అమెరికా ఇన్ స్పెక్టర్లు తొందరపడ్డారు. ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారు. సంబంధిత ఏజెన్సీలతో ఈ విషయాన్ని చర్చించలేదు. అమెరికాలోని వారి సీనియర్ కార్యాలయాలకు నేరుగా నివేదించారు. ఫలితంగా 15 షిప్ మెంట్ల మామిడి పండ్లు తిరస్కరించబడ్డాయి" అని తెలిపింది.తిరస్కరించబడిన కన్ సైన్‌మెంట్లలో 10 మంది ఎగుమతిదారుల పంపిన 25 మెట్రిక్ టన్నుల మామిడి పండ్లు ఉన్నాయి. మే 8, 9 తేదీలలో సౌకర్యం వద్ద ఇర్రేడియేషన్ చేయబడ్డాయి. ప్రకారం, అమెరికాకి మామిడి ఎగుమతికి అవసరమైన క్లియరెన్స్ డాక్యుమెంట్, ఖఖఖ203 జారీ చేయడానికి ముందు ఇన్ స్పెక్టర్లు తమను సంప్రదించి ఉంటే ఈ సమస్య పరిష్కారం అయ్యేదని అభిప్రాయపడింది. లాస్ ఏంజిల్స్, శాన్ ఫ్రాన్సిస్కో, అట్లాంటాతో సహా అమెరికాలోని ప్రధాన ఎంట్రీ పాయింట్ల వద్ద ఎగుమతులు నిలిచిపోయాయి. ఆ పండ్లు ఇర్రేడియేషన్ చేయబడ్డాయి. ఇర్రేడియషన్ అంటే.. తెగులు నిర్మూలన ప్రక్రియ. ముంబైలోని జూఆం నియమించిన ఇన్ స్పెక్టర్ పర్యవేక్షణలో ఈ ప్రక్రియ జరిగిందని వివరించారు. ఇర్రేడియేషన్ ఎక్స్‌పోజర్ స్థాయిలను ట్రాక్ చేయడానికి ఉపయోగించే డోసిమీటర్ రీడింగ్‌లను తనిఖీ ప్రక్రియలో ఫెసిలిటీ సిబ్బంది సరిగ్గా నమోదు చేయలేదని తెలుస్తోంది. తాత్కాలికంగా ఎదురుదెబ్బ తగిలినప్పటికీ, ముంబై ఇర్రేడియేషన్ ఫెసిలిటీలో కార్యకలాపాలు తిరిగి ప్రారంభమయ్యాయి. మే 11 నుంచి 18 మధ్య, ముంబై ఫెసిలిటీ నుండి మామిడి ఎగుమతులు తిరిగి పుంజుకున్నాయి. 53,072 బాక్స్‌లు ? 185.75 మెట్రిక్ టన్నులకు సమానం. 39 కన్ సైన్‌మెంట్‌లలో అమెరికాకు రవాణ చేయబడ్డాయని ఓూంఓః నివేదించింది.భారత్ ప్రస్తుతం అమెరికాకు మామిడి పండ్లను ఎగుమతి చేయడానికి 3 యుఎస్‌డిఎ-ఆమోదించిన ఇర్రేడియేషన్ ఫెసిలిటీలను ఉపయోగిస్తోంది. అవి ముంబై, బెంగళూరు, అహ్మదాబాద్‌లో ఉన్నాయి.ఇటీవలి ఎదురుదెబ్బ తగిలినా.. అమెరికాకు భారత మామిడి ఎగుమతులు వేగంగా జరుగుతున్నాయి. ఈజ24లో ఎగుమతి విలువ 130 శాతం పెరిగి 10 మిలియన్ డాలర్లకు చేరుకుంది. గత సంవత్సరం ఇది 4.36 మిలియన్ డాలర్లు. అల్ఫోన్సో, కేసర్, బంగనపల్లి, హిమాయత్ వంటి మామిడి రకాలు ఇప్పటికే అమెరికాలో మార్కెట్ యాక్సెస్‌ను పొందాయి.

## ఎడిటర్ల సంఘం జిల్లా నూతన అధ్యక్షులుగా ఫిరోజ్ ఖాన్ ఎన్నిక





**రిపబ్లిక్ హిందుస్థాన్, ఆదిలాబాద్:** ఆదిలాబాద్ జిల్లా ఎడిటర్ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నికను విజయవంతంగా నిర్వహించారు. ఈ ఎన్నికలు గురువారం జిల్లా కేంద్రం లోని సాక్షర దిన పత్రిక కార్యాలయంలో జరిగాయి. ఇందులో సంఘం సభ్యులు ఏకగ్రీవంగా కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఫిరోజ్ ఖాన్, ఉపాధ్యక్షుడు అమృత్, ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్ కోశాధికారి సత్య నారాయణ, సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, బి. సందేశ్ సయ్యద్ కరీం, డివిఆర్ ఆంజనేయులు, సయ్యద్ ఖమర్, రాజు రాథోడ్ లను ఎన్నుకున్నారు. ఎడిటర్ల లక్ష్యాలైన పత్రికా స్వేచ్ఛ, ఎడిటోరియల్ నాణ్యత, సభ్యుల సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి కట్టుబడి ఉంటుందన్నారు. ఎన్నిక ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించబడిందని సంఘం నిర్వాహకులు, గౌరవ అధ్యక్షులు ఎలుగు లింగాన తెలిపారు. కార్యవర్గం సంఘం యొక్క లక్ష్యాలను మరింత బలోపేతం చేయడానికి, పత్రికా రంగంలో నూతన ఒరవడిని సృష్టించడానికి కృషి చేస్తుందని నూతన అధ్యక్షులు ఫిరోజ్ ఖాన్ అన్నారు. మీడియా సంప్రదింపుల కోసం: ఆదిలాబాద్ జిల్లా ఎడిటర్ల సంఘం కార్యాలయం సాక్షర దిన పత్రిక విద్యానగర్ ఆదిలాబాద్.

## డీఎడ్ కోర్సుకు మళ్లీ పూర్వ వైభవం

**నిజామాబాద్ :** డీఎడ్ కోర్సుకు మళ్లీ పూర్వ వైభవం వచ్చింది. ఈ కోర్సు పూర్తి చేసిన వారు తక్కువగా ఉండటం, సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) పోస్టు లు ఎక్కువగా ఉండటంతో ఎక్కువ మంది అభ్యర్థులు అటువైపుగా ఆసక్తి చూపుతున్నారు. స్కూల్ అసిస్టెంట్ ఖాళీలను 70% ఎస్జీటీలకు పదోన్నతులు కల్పించడం ద్వారా భర్తీ చేయ డం, 30% మాత్రమే డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయడంతో ప్రతీ డీఎస్సీలోనూ ఎస్జీటీ ఖాళీలు ఎక్కువ గా ఉంటున్నాయి.తాజాగా 2024లో ప్రభుత్వం 11వేలకు పైచిలుకు టీచర్ పోస్టులను భర్తీ చేయగా, అందులో 7 వేలకు పైగా ఎస్జీటీ పోస్టులే ఉండ టం గమనార్హం. ఈ నేపథ్యంలో డీఈడీ కోర్సుకు డిమాండ్ పెరిగింది. డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, డిప్లొమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ (డీఎడ్) కోర్సుల్లో అడ్మిషన్లకు నిర్వహించే డీఈఈసెట్ పరీక్ష ఈ నెల 25న జరగనుంది.ఈ అర్హత పరీక్షకు ఈ ఏడాది ఏకంగా 43,616 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. 2024లో 17,656 దరఖాస్తులు రా గా, 2023లో మరీ తక్కువగా 6,486 దరఖాస్తులే వచ్చా యి. కానీ 2024లో అత్యధిక మంది చిన్న వయసులో టీచర్ ఉద్యోగాలు సాధించడంతో ఈసారి అభ్యర్థుల నుంచి భారీ స్థాయిలో అర్జీలు వచ్చాయి. ఒకప్పుడు డీఈడీ కోర్సుకు ఫుల్ డిమాండ్ ఉండేది.2012 సమయంలోనే మేనేజ్‌మెంట్ సీటు ధర రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు పలికేది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైమ రీ తరగతులకు బోధించాలంటే డీఎడ్ చేసి ఉండాల్సిందే. ఆపై తరగతులకు బోధించే స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు బీఎడ్ అర్హత ఉండాలి. కానీ, 2018లో ఎస్జీటీ పోస్టులకు డీఎడ్‌తోపాటు, బీఎడ్ అభ్యర్థులూ అర్హులేన ని జాతీయ ఉపాధ్యాయ మండలి ఆదేశాలు జారీ చేసింది.దీనికి తోడు డీఎస్సీ నోటిఫికేషన్లు రాకపోవడంతో డీఈడ్‌కు డిమాండ్ తగ్గింది. అయితే ఎస్జీటీ పోస్టులకు కేవలం డీఎడ్ అభ్యర్థులే అర్హులంటూ 2023లో సుప్రీంకోర్టు తీర్పునివ్వడం, గతేడాది నిర్వహించిన డీఎస్సీలో ఎస్జీటీ పోస్టులే ఎక్కువగా ఉండటం, ఒక్కో పోస్టుకు పోటీ పడుతున్న వారి సంఖ్య సైతం తక్కువగా ఉండటంతో ఈసారి ఈ కోర్సుకు మళ్లీ డిమాండ్ పెరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం 11 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులతో వేసిన డీఎస్సీలో దాదాపు ఏడు వేల వరకు ఎస్జీటీ పోస్టులుంటే వాటికి పోటీ పడింది 60 వేల మంది అభ్యర్థులే. మొన్నటి డీఎస్సీలో దాదాపు 30 జిల్లాల్లో వందకు పైగా ఎస్జీటీ ఖాళీలున్నాయి. అదే ఎస్ఏ పోస్టులు మాత్రం సింగిల్ డిజిట్‌లోనే ఉన్నాయి. క్యాటగిరీ వారీగా వచ్చేసరికి ఎస్జీటీ పోస్టులకు ఒక్క పోస్టుకు నలుగురు, ఐదుగురు మా త్రమే పోటీ ఉండేది.కానీ, ఎస్ఏ పోస్టులకు మాత్రం అభ్యర్థుల మధ్య పోటీ ఉంటుంది. కొన్ని జిల్లాల్లో క్యాటగిరీల్లో ఎస్ఏ పోస్టులే లేని పరిస్థితులు నెలకొన్నాయి. ఈక్రమంలోనే త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉండటంతో డీఈఈసెట్ ఎంట్రెన్స్ రాసి డీఎడ్ చేసిఉంటే ఎస్జీటీ ఉద్యోగాన్ని సాధించవచ్చన్న ఆలోచనలో అభ్యర్థులున్నారు. అంతేకాకుండా బీఎడ్ చేసిన ఉన్నవారు కూడా ఈసారి డీఈఈసెట్‌కు దరఖాస్తు చేసుకోవటం గమనార్హం.బీఎడ్ చేసి ఎస్ఏ పోస్టు కొట్టడం కంటే, డీఎడ్ చేసి ఎస్జీటీ కొలువు సాధించడం సులువని అభ్యర్థులు భావిస్తున్నారు. ఈక్రమంలోనే ఈసారి భారీగా దరఖాస్తు లు చేశారు. డీఎడ్‌కు గత కొంతకాలంగా డిమాండ్ పడిపోవడంతో రాష్ట్రంలోని పలు ప్రైవేట్ డీఎడ్ కాలేజీలు మూత బడ్డాయి.ఒకప్పుడు 220 డీఎడ్ కాలేజీలుంటే ప్రస్తుతం వాటి సంఖ్య 80కి తగ్గింది. గతంలో దాదాపు 11,500 వర కు సీట్లు అందుబాటులో ఉండగా, ఇప్పుడు 4 వేలకు పడిపోయింది. డీఎడ్‌కు మళ్లీ పూర్వవైభవం రావటంతో కాలే జీల యాజమాన్యాలు ఆనందం వ్యక్తంచేస్తున్నారు.

## ఫోన్ రికవరీలో టాప్

**హైదరాబాద్ :** గతంలో ఫోన్లు చోరీకి గురైతే అంతే సంగతి. వాటి గురించి మరిచిపోవాల్సి వచ్చేది. కానీ గత కొంతకాలం నుంచి ఈ పరిస్థితిలో మార్పు వచ్చింది. చోరీకి గురైన సెల్‌ఫోన్లను అధికారులు రికవరీ చేస్తున్నారు. చోరీ అయిన మొబైల్స్ రికవరీలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఈ విషయాన్ని సీఐడీ డైరెక్టర్ జనరల్ శిఖాగోయల్ వెల్లడించారు. ఈ నెల 19 వరకు 78,114 ఫోన్లను అధికారులు రికవరీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 11,879 మొబైల్స్ తొలి స్థానంలో నిలవగా, 10,385 ఫోన్లతో సైబరాబాద్ కమిషనరేట్, 8,681 సెల్‌ఫోన్ల రికవరీతో రాచకొండ కమిషనరేట్లు రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. దేశంలో సెల్‌ఫోన్ల చోరీ సంబంధించి కేంద్ర ప్రభుత్వం పోర్టర్ ఏర్పాటు చేసింది. 'సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్(సీఈఐఆర్)' పేరుతో కేంద్ర టెలికం మంత్రిత్వశాఖ ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేసింది. దీనికి సంబంధించిన వివరాలను పోలీసుశాఖకు, సైబర్ శాఖలకు లింక్ చేశారు. సెల్‌ఫోన్ చోరీకి గురైతే బాధితుడు ఆన్‌లైన్లోగానీ, పోలీస్‌స్టేషన్లో గానీ ఫిర్యాదు చేస్తే ఆ మొబైల్ ఐఎంఈఐ (ఎఓఇఎ) నంబర్ ద్వారా ట్రేస్ చేస్తున్నారు. అలా ట్రాక్ చేసిన సెల్ఫోన్లు లోకేష్ ఆధారంగా రికవరీ చేస్తున్నారు. అలా రికవరీ చేసిన సెల్‌ఫోన్లను ఓ కార్యక్రమం నిర్వహించి వాటి సంబంధిత యజమానులకు పోలీసులు అందిస్తున్నారు. ఎవరైనా సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వారు వెబ్‌సైట్లో ఫిర్యాదు చేయవచ్చు అని శిఖాగోయల్ తెలిపారు.

## సిరాజ్ ఖాతాకు నిధులెలా వస్తున్నాయి..

**హైదరాబాద్ :** పేలుళ్ల కుట్రను భగ్నం చేసిన పోలీసులు విజయనగరానికి చెందిని సిరాజ్ ను, హైదరాబాద్ కు చెందిన సమీర్ ను అరెస్ట్ చేసిన నేపథ్యంలో మరికొన్ని ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూస్తున్నాయి. సిరాజ్ బ్యాంకు ఖాతాలో నలభై లక్షల రూపాయలకు పైగానే ఉన్నట్లు పోలీసులు గుర్తించినట్లు తెలిసింది. అయితే ఇంత డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందన్న దానిపై పోలీసు అధికారులు ఆరా తీస్తున్నారు. సిరాజ్ సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్న పోలీసులతో పాటు ఎన్ఐఏ అధికారులు కూడా ఈ డబ్బు సిరాజ్ కు ఎక్కడి నుంచి వచ్చిందన్న దానిపై పోలీసులు విచారణ ప్రారంభించారు. దీనిపై

Printed , Publisher , Edited and Owned by Rathod Raju , Printed at Jai Bhavani Printing Press , H.No. 2-42, Village : Jamidi Mdl. Ichoda Dist. Adilabad., State Telangana , Pin code – 504 307 ( T.S.) ,
TITLE CODE : TELTEL02020EDITOR : RATHOD RAJU , Contact Numbers : 9908940762 , 8985614333 . Email : republichindustan.rh@gmail.com , www.republichindustan.in ,